

ఆశ్రయంగా మారిన ఒక పాఠశాల

రుస్నా- పోలాండ్

రుస్నా మరియు విక్టర్ ,ఉక్రెయిన్ లోని చుప్రున్ అనే ఇంటిపేరు గల కుటుంబానికి చెందిన వారు.యుద్ధం కారణంగా వారు తమ పిల్లల తో పాటు ఉక్రెయిన్లోని తమ ఇంటిని వదిలి వెళ్లాల్సి వచ్చింది. యుద్ధం జరుగుచున్న ప్రాంతం నుండి పారిపోతున్న అనేక కుటుంబాల మాదిరిగానే, వారు ఎక్కడకు చేరుకుంటారో లేదా ఆ ప్రయాణం ఎంతకాలం సాగుతుందో వారికి తెలియదు. కానీ దేవుని యందు విశ్వాసంను విడిచిపెట్టలేదు.

రుస్నా తన పిల్లలు ఎడ్వెంటిస్ట్ విద్యతో దేవునియందు ఎదుగుతూ ఉండాలని కోరుకుంది. ఉక్రెయిన్‌లో ఎడ్వెంటిస్ట్ పాఠశాలలు మంచి గుర్తింపు కలిగి పటిష్టమైన స్థితిలో స్థాపించబడి ఉన్నాయి. చుప్రున్ కుటుంబం తమ ముగ్గురు పిల్లలను దేవుని యెడల విశ్వాసం కలిగి ఉండునట్లు ఆధ్యాత్మిక వాతావరణం ఉన్న ఎడ్వెంటిస్ట్ పాఠశాలలో చదివించాలని ఆశించారు. కానీ యుద్ధం కారణంగా వారు ఊహించని విధంగా ఎడ్వెంటిస్ట్ పాఠశాలలు మూసివేశారు. శరణార్థులుగా, వారి భవిష్యత్తు అనిశ్చితంగా మారింది. వీరి కుటుంబం పోలాండ్ చేరుకున్నప్పుడు, వారికి ఒక చర్చి ప్రాంగణంలో ఉన్న "కొంపాస్" అనే కొత్త ఎడ్వెంటిస్ట్ స్కూల్‌లో తాత్కాలిక ఆశ్రయం లభించింది; అక్కడ ఎడ్వెంటిస్ట్ ప్రీ-స్కూల్ మరియు ప్రైమరీ స్కూల్ ఉన్నాయని తెలిసినప్పుడు రుస్నాకు తన ప్రార్థనకు సమాధానం దొరికినట్లు అనిపించింది. అక్కడ ఆమెకు డబ్బు సమస్య. ఎదురైంది.

అనేక శరణార్థ కుటుంబాల మాదిరిగానే, చుప్రున్ కుటుంబానికి అదనపు ఆర్థిక స్తోమత లేదు; ప్రైవేట్ స్కూల్ ఫీజులు చెల్లించడం వారి శక్తికి మించిన పని. అయినప్పటికీ, తన పిల్లలలో కనీసం ఒక్కరైనా అటువంటి స్కూల్ లో చదవాలని కోరుకుంటూ రుస్నా ప్రార్థించేది. వారి చిన్న బిడ్డకు చాలా తక్కువ ఫీజుతో ఎడ్వెంటిస్ట్ ప్రీ-స్కూల్లో ప్రవేశం లభించింది. రుస్నా అందుకు కృతజ్ఞతతో ఉన్నప్పటికీ, ప్రభుత్వ పాఠశాలల్లో చేరాల్సి వచ్చిన తన ఇద్దరు పెద్ద పిల్లల గురించి ఆమె మనసు భారంగానే ఉండేది. రుస్నా క్యాంపస్లో భవనాలను శుభ్రపరచే పని చేయడం ప్రారంభించింది. మెయింటెనెన్స్ మరియు నిర్మాణ ప్రాజెక్టులలో విక్టర్ పని చేశాడు. వారు నమ్మకంగా, కృతజ్ఞతతో పనిచేశారు. వారు కోరుకున్నది సాధ్యమవుతుందని ఎప్పుడూ ఊహించలేదు.రుస్నా తన ప్రార్థనను కొనసాగించింది.

ఆమె తన కూతురు సోఫియాను, ఎడ్వెంటిస్ట్ స్కూల్ లో చేర్పించాలని ఆమె ఆశ పడింది. అప్పుడు ఎడ్వెంటిస్ట్ స్కూల్ నాయకులు రుస్నా కుటుంబ పరిస్థితిని, గురించి తెలుసుకున్నారు. దాని పరిష్కారం కోసం వారు ప్రయత్నించారు.

శరణార్థుల పిల్లలు ఎడ్వెంటిస్ట్ విద్య కోసం ఎంతో ఆశపడుచున్నారు, కానీ ఆ చదువు ఖర్చు భరించలేని స్థితిలో ఉన్నారని, వారికి సహాయం చేయుమని ఎఎస్ఐ (ఎడ్వెంటిస్ట్ లేమెన్స్

సర్వీసెస్ & ఇండస్ట్రీస్) ను అభ్యర్థించారు. ఊహించని విధంగా సోఫియా చదువుకు సహాయం చేయడానికి ఒక సంవత్సరానికి అవసరమైన నిధులు ASI ద్వారా అందించబడ్డాయి. దానికి తోడుగా,ఆమె కుటుంబం చెల్లించగలిగే స్థాయికి ట్యూషన్ ఫీజు తగ్గించబడింది.

"తన బిడ్డను ఎడ్వెంటిస్ట్ స్కూల్లో చదివించాలన్నది ఝున్నా యొక్క కల నెరవేరింది," అని ఒక ఉపాధ్యాయుడు చెప్పారు,సోఫియా స్కూల్లో చేరి చక్కగా చదువుకొనసాగింది.

రెండు లేదా మూడు సంవత్సరాల తరువాత, ASI సహాయంతో, ఝున్న పెద్ద కుమారుడు కూడా ఎడ్వెంటిస్ట్ స్కూల్లో చదువుకుంటున్నాడు.ఇప్పుడు చుప్రున్ ముగ్గురు పిల్లలు ఎడ్వెంటిస్ట్ స్కూల్లో ఉన్నారు. విశ్వాసం, దయ, మంచి ఉద్దేశముల ద్వారా రూపొందించబడిన వాతావరణంలో విద్య నేర్చుకోగలుగుచున్నారు.సోఫియాకు స్కూల్ అనేది కేవలం పాఠాలు, హోంవర్కులకు చెందినది మాత్రమే కాకుండా, ఒక 'అనుబంధం'గా మారిపోయింది.

ఒక సంవత్సరం పాటు , విద్యార్థులను ఈత తరగతుల్లో పాల్గొనమని ఆహ్వానించారు. అయితే ఇది అదనపు రుసుముతో కూడిన కార్యక్రమం. సోఫియా అందులో చేరాలని అనుకుంది, కానీ ఆమె కుటుంబానికి ఆ ఖర్చు భరించే స్తోమత లేదు. ఈ విషయం తెలిసిన ఒక ఉపాధ్యాయురాలు, ముందుకొచ్చి, సోఫియా ఏడాది పొడవునా ఆ తరగతులకు హాజరయ్యే ఖర్చును చెల్లించారు. ఇది కేవలం ఒక కరుణతో కూడిన చర్య పాఠశాల స్ఫూర్తిని చాటిచెప్పే అనేక చర్యలలో ఇది ఒకటి.

చుప్రున్ కుటుంబానికి ఎడ్వెంటిస్ట్ విద్య అనేది ఒక ఆడంబరం కాదు. అస్థిరమైన పరిస్థితుల్లో అది వారికి స్థిరత్వాన్ని మరియు ఆధ్యాత్మిక దృఢత్వాన్ని అందిస్తుంది. తమ దేశాన్ని విడిచిపెట్టి పరదేశులుగా వచ్చినప్పటికీ, తాము విస్మరించబడలేదని, దేవుడు వారికి తోడుగా ఉన్నాడని వారికి గుర్తుచేస్తుంది.

చుప్రున్ కుటుంబ పిల్లలు–నహుమ్, సోఫియా మరియు నేతన్–ఇప్పుడు పోలాండ్ మరియు ఇతర ప్రాంతాల నుండి వచ్చిన ఇతర పిల్లలతో కలిసి ఎదుగుతూ, నేర్చుకుంటూ మరియు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ ఉన్నారు. వారు బైబిలును అధ్యయనం చేస్తారు, ప్రకృతిలో దేవుని గురించిన పాఠాలు నేర్చుకుంటారు, తమ సమాజానికి సేవ చేస్తారు; అలాగే విశ్వాసాన్ని కేవలం ఒక నమ్మకంగానే కాకుండా, ఆచరణాత్మక జీవనాన్ని కొనసాగిస్తారు. అట్టి విశ్వాస సహితమైన అనేక కథలలో వీరి కథ కూడా ఒకటి.

ఝున్నా ప్రార్థనలకు సమాధానం ఒక్కసారిగా రాలేదు. ప్రార్థనలు వినే దేవుడు, దయార్ద్ర హృదయాలు, స్కూల్, చర్చి ద్వారా అంచెలంచెలుగా వచ్చింది. "కంపాస్" ఒక స్కూల్ మాత్రమే కాక అంతకంటే చాలా ఎక్కువ.

పిల్లలు నేర్చుకోవడానికి అది ఒక సురక్షిత ప్రదేశం. ఇక్కడ పిల్లలు,సహృదయ వాతావరణంలో దేవునితో సన్నిహితంగా ఎదగడానికి ప్రోత్సహించబడతారు.

ధారాళముగా మీరు సమర్పించుచున్న 13వ సబ్బాతు కానుకలను బట్టి మీకు మా కృతజ్ఞతలు.